





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శనివారం। 17 జనవరి 2026

పేజీలు 8


## అంతర్జాతీయంగా అహోబిలేశుని పారువేట

- మా దేశంలో నరసింహ స్వామి పారువేట జరపండి
- మేము ఖర్చు భరిస్తామంటున్న వివిధ దేశాల తెలుగువారు
- ప్రపంచంలో ఎక్కడ లేని సంప్రదాయం భారతదేశంలో
- ప్రతి చోట భగవంతుడి ప్రసన్నం కోసం భక్తులు కొండ ఎక్కుతారు
- ఇక్కడ..అహోబిలేశ్వరుడు మాత్రం భక్తుల కోసం కొండ దిగుతాడు



అహోబిలేశుని పారువేట నిర్వహిస్తున్న దృశ్యం (ఫైల్‌ఫోటో)

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్:** నల్లమల అటవీ ప్రాంత అహోబిలేశ్వరుడు ఆళ్లగడ్డ కేంద్రం చేసుకొని 35 రోజులపాటు 33 గ్రామాల్లో ఏటా పార్వేట ఉత్సవం లాగానే అహోబిల ఆలయ అధికారులు అనుమతి ఇస్తే తమదేశంలో కూడా పారువేట ఉత్సవాలు చేసుకుంటామని తెలుగు వారు ఉన్న దేశాలకుచెందిన వారు అంటున్నారు. నరసింహ స్వామి ప్రపంచ పార్వేటగా మారుతుందని అంటున్నారు. తెలుగు రాష్ట్రాలకు


మిగతా 2లో



నంది వాహనంపై ఆదిదంపతులు

## చూసిన కనులదే భాగ్యం..!

- కనుల పండువగా పార్వతీ, పరమేశ్వరుల కళ్యాణం
- చెంచు గిరిజనులచే నూతన వస్త్రాలు,అడవి ఆకుల ఆభరణాలు సమర్పణ
- వైభవంగా స్వామి అమ్మవార్లకు నంది వాహన సేవ
- కనుమ పండుగ రోజున శాస్త్రోక్తంగా గోపూజ
- రావణ వాహనంపై ఆదిదంపతుల విహారం




రావణ వాహనం పై కొలువుదీరిన స్వామి అమ్మవార్లు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** మకర సంక్రాంతి సందర్భంగా శ్రీశైల క్షేత్రంలో పార్వతీ, పరమేశ్వరుల లీలా కల్యాణోత్సవం వైభవంగా సాగింది. గురువారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి అమ్మవార్ల నిత్యకల్యాణ మండపంలో బ్రహ్మోత్సవ కల్యాణం జరిపించారు. ముందుగా అర్చకులు లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ బ్రహ్మోత్సవ సంకల్పాన్ని పఠించారు.

మిగతా 2లో



## మహానంది క్షేత్రంలో వైభవంగా పారువేట ఉత్సవం

- గోమాతలకు విశేష పూజలు
- మహిళలకు ముగ్గుల పోటీలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పారువేట వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్వామి అమ్మవారలకు విశేష పూజలు నిర్వహించారు. ఉదయం క్షేత్ర పరధిలోని గోశాల వద్ద గోమాతలకు విశేష పూజలు వేదపండితులు బ్రహ్మశ్రీ రవిశంకర్ అవధాని వేదమంత్రాలతో ఈవో శ్రీనివాసరెడ్డిచే పూజలు నిర్వహించారు.

మిగతా 2లో



పారువేట ఉత్సవ పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఆర్థిక సంక్షోభంలో రూపాల సంగమేశ్వరం



- ఆదాయం తక్కువ..ఖర్చులు ఎక్కువ
- రెగ్యులర్ ఈఓ లేక కుంటుపడుతున్న నిర్వహణ,
- అధికారుల చొరవ కరువాయే..!

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** జగన్నాథ గట్టుపై వెలసిన పురాతన రూపాల సంగమేశ్వర స్వామి ఆలయం ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక ఇక్కట్ల సుడిగుండంలో చిక్కుకుంది. భక్తుల భక్తి పారవశ్యానికి నిలయం కావాల్సిన ఈ క్షేత్రం, ఆదాయ మార్గాలు లేక కనీస ధూప, దీప నైవేద్యాల నిర్వహణకు కూడా అల్లాడుతోంది. ఏటా ఆలయానికి వచ్చే ఆదాయం కేవలం రూ.9లక్షలు మాత్రమే కాగా,

మిగతా 2లో

## గోడౌన్లలో సిగ'రేట్ల' నిల్వలు..?

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** మార్కెట్‌లో సిగరెట్ల ధరలకు రెక్కలొచ్చాయా..గోడౌన్లలో అక్రమంగా నిల్వ ఉంటుందా.. ప్రభుత్వం పన్నులు పెంచుతోందనే సాకుతో సిండికేట్ వ్యాపారస్తులు రేట్లు పెంచుతున్నారా..పుకార్లు షికార్లు చేయడంతో వ్యాపారస్తులు సిగరేట్ల బండిళ్లను భారీగా గోడౌన్లలో నిల్వ ఉంచుతున్నారా..? అంటే అవును నిజమేనని ధూమపాన ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మిగతా 2లో




సిగరెట్ ప్యాక్

- పొగ చూస్తున్న దోపిడీ..సామాన్యుడి జేబుకు చిల్లు
- కేంద్ర ప్రభుత్వం ప్రకటనతోనే "బ్లాక్"
- ధూమపాన ప్రియులకు చేదువార్త
- సిండికేట్‌గా మారిన హెూల్‌సేల్ వ్యాపారులు
- చోద్యం చూస్తున్న అధికారులు

# చూసిన కనులదే భాగ్యం..!

(మొదటి పేజీ తరువాయి)



మహా గణపతిపూజ, అభ్యుదయాన్ని,శుభాన్ని కాంక్షిస్తూ పుణ్యాహావచనం జరిపారు. తరువాత స్వామిఅమ్మవార్లు ఆశీనులైన సింహాసనానికి, కంకణాలకు పూజాదికాలు జరిపించి కంకణధారణ చేశారు. అనంతరం స్వామి,అమ్మవార్ల నుదుట బాసిక ధారణ చేశారు. మహాసంకల్పం తరువాత లగ్నాష్టకాలుగా పిలువ బడే మంగళకరమైన ఎనిమిది శ్లోకాలు పఠించారు.అనంతరం స్వామి అమ్మవార్లకు జీలకర్ర,బెల్లం సమర్పించారు.మాంగళ్య పూజ జరిపించి అమ్మవారికి మాంగల్యధారణ చేశారు. తరువాత తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు.స్వామివారి ఉత్తరీయానికి,అమ్మవారి కొంగుతో బ్రహ్మముడి వేసి స్వామి అమ్మవార్లకు పునఃపూజ జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

**చెంచులచే నూతన వస్త్రాలు, అడవి ఆకులతో ఆభరణాలు.. :** చెంచు గిరిజనులు,శ్రీశైలం ఐటీడీఏ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలకు, ఆకులతో అల్లిన ఆభరణాలకు రాజగోపురం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తలపై పెట్టుకుని ఆలయ ప్రదిక్షణ చేసి స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈత ఆకులతో అల్లిన కంకణాలు, బాసికాలు,స్వామివారికి యజ్ఞోపవీతం,అమ్మవారికి వడ్డాణం, మెట్టెలు, మెడలో అలంకరించేందుకు ఆకులతో అల్లిన హారాలను సమర్పించారు. కల్యాణ సమయంలో చెంచు భక్తులు సమర్పించిన ఈ అభరణాలన్నింటిని స్వామి అమ్మవార్లకు అలంకరించారు.

**వైభవంగా నంది వాహన సేవ :** బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి అమ్మవార్లకు నందివాహన సేవ నిర్వహించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను అలంకార మండపంలో నందివాహనంపై ఆశీనులను చేయించి ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు, ఇతర అర్చకులు ప్రత్యేక వాహన పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవాన్ని జరిపించారు.ఈ సందర్భంగా వివిధ కళారూపాల ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

**కనుమ పండగ రోజు సాంప్రదాయబద్ధంగా గోపూజ :** కనుమ పండుగ రోజైన శుక్రవారం శ్రీశైల దేవస్థానంలోని శ్రీగోకులంలో, గోసంరక్షణశాల వద్ద సంప్రదాయబద్ధంగా గోపూజ నిర్వ హించారు.గోకులం వద్ద లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ పూజా సంకల్పం,మహాగణపతిపూజ జరిపించారు. శ్రీసూక్తంతోనూ,గో అష్టోత్తరమంత్రంతో, గోవులకు స్వామివారి ఆలయ ప్రధానార్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**రావణవాహనాధీశా..నమోస్తుతే! :** సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శుక్రవారం స్వామి అమ్మవార్లకు రావణ వాహన సేవ నిర్వహించారు.స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి అలంకార మండ పంలోనికి అశీనులను చేయించి రావణవాహనంపై అదిష్టించారు. ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు,వేదపండితులు శాస్త్రోక్తంగా వాహన పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఉత్సవం నిర్వ హించారు.స్వామిఅమ్మవార్ల ఆలయ ఉత్సవం దేదీ వ్యమానంగా కొనసాగింది.రావణవాహనంపై దర్శనమిచ్చిన స్వామిఅమ్మవార్లను భక్తులు దర్శించుకుని కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఆయా పూజా కార్యక్రమాల్లో దేవస్థాన ఈఓ ఎం.శ్రీనివాసరావు దంపతులు, పలువురు ట్రస్ట్ బోర్డు సభ్యులు,అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**నేడు బ్రహ్మోత్సవాలకు యాగ పూర్ణాహుతి :** సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి అమ్మవార్లకు ప్రాతఃకాల పూజల అనంతరం స్వామివారి యాగశాలలో పూర్ణాహుతి,అవబృథం, కలశోద్వాసన, వసంతోత్సవం, మహాదాశీర్వచనం, తీర్థప్రసాదాల వితరణ,విశేషార్చన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# గోడౌన్లలో సిగ'రేట్ల' నిల్వాలు..?

(మొదటి పేజీ తరువాయి)

వ్యాపారస్తులు మార్కెట్‌లో కృత్రిమ కొరత సృష్టించి ముద్రిత ధర కంటే ఒక్కొక్క ప్యాక్‌పై రూ.10లు అదనంగా వసూలు చేస్తూ అక్రమంగా లాభ పడుతున్నారని వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే ..మార్కెట్‌లో సిగరెట్ల ధరలు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం పన్నులు పెంచుతోందనే సాకుతో వ్యాపారస్తులు ఇష్టారాజ్యంగా సిగరెట్లను భారీగా గోడౌన్‌లలో నిల్వ చేస్తున్నారు. ముందస్తుగా మార్కెట్‌లో కొరత సృష్టించి అదనపు ఆదాయం కోసం ఆరాటపడుతున్నారు. పెద్దమొత్తంలో స్టాక్ ఉన్నప్పటికీ చిరు వ్యాపారులకు సరఫరా నిలిపివేసి స్టాక్ లేదు అని నమ్మిస్తూ, అవసరమైనప్పుడు అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం తమ దృష్టికి రాలేదని సాకులు చెబుతున్నారు. వ్యాపారులు యధేచ్ఛగా గోడౌన్‌లలో నిల్వలు ఉంచుతున్నప్పటికీ తూనికలు, కొలతల శాఖ, విజిలెన్స్ విభాగం అధికారులు తనిఖీలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలున్నాయి. బిల్లులు లేకుండా జరిగే ఈ వ్యాపారం వల్ల ప్రభుత్వానికి రావాల్సిన జీఎస్‌టి కూడా గండి పడుతోందని కొందరు చెబుతున్నారు. ప్రధాన నగరాల నుంచి పల్లెల వరకు ఇదే దందా కొనసాగుతుంది. సాధారణంగా బడ్జెట్ సమయాల్లో లేదా కంపెనీ ధరలు సవరించే సందర్భంలో ఈ అక్రమ నిల్వలు జరుగుతుంటాయి. ప్రస్తుతం ఎలాంటి అధికారిక ప్రకటన లేకపోయినప్పటికీ కేవలం కేంద్రం జిఎస్‌టి పెంచుతుందనే ప్రకటనతోనే వ్యాపారస్తులు మార్కెట్‌లో కృత్రిమ కొరత సృష్టించి ప్రతి ప్యాక్‌పైన భారీగా అదనపు లాభాలు ఘడిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు హోల్‌సేల్ వ్యాపారస్తులు సిండికేట్‌గా మారి భారీగా అక్రమాలకు పాల్పడుతూ ధూమపాన ప్రియులను నిలువునా దోచుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గోడౌన్‌లపై దాడులు నిర్వహించి అక్రమ నిల్వలను బయటకు తీయాలని వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువగా విక్రయిస్తున్న వ్యాపారస్తులపై నిఘా పెంచాలని కోరుతున్నారు.

**ధూమపాన ప్రియులకు చేదు వార్త :** ధూమపాన ప్రియులకు కేంద్ర ప్రభుత్వం చేదు వార్త చెప్పబోతుంది. త్వరలోనే సిగరెట్లతో పాటు పొగాకు ఉత్పత్తుల ధరలను పెంచాలని భావిస్తోంది. పన్ను ఆదాయం తగ్గకుండా చూసేందుకు కేంద్ర ప్రభుత్వం సిగరెట్, పొగాకు ఉత్పత్తులకు జిఎస్‌టి ధరలను పెంచాలని చూస్తోంది. ప్రస్తుతం వీటిపై 28శాతం జిఎస్‌టి ఉండగా ఇతర చార్జీలతో కలిపి 52శాతం పన్నులు విధించనున్నారు. భవిష్యత్తులో జిఎస్‌టిని 28నుంచి 40శాతానికి పెంచాలని కేంద్రం ఆలోచిస్తుంది. దీంతో సిగరెట్లతో సహా పొగాకు ఉత్పత్తులపై ధరలు అధికంగా పెరగనున్నాయి. సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులపై విధించే పరిహార సెస్ గడువు 2026 మార్చి నెలతో ముగియనుంది.

# సంక్రాంత్రి ఓపెన్ ఆల్ కబడ్డీ విజేతగా చనుగొండ్ల

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలో నిర్వహించిన ఓపెన్ ఆల్ కబడ్డీ పోటీలు రసవత్తరం జరిగాయి.ఓపెన్ ఆల్ కబడ్డీ పోటీలకు జిల్లా వ్యాప్తంగా 45టీంలు పాల్గొనగా మొదటి రోజు గెలుపొందిన టీంలకు రెండవరోజు కబడ్డీ పోటీలు నిర్వహించగా అందులోనుండి ప్రతిభ కనబరిచిన ఆరుటీంలకు కబడ్డీ నిర్వాహకులు బహుమతులను అందజేశారు. అందులో భాగంగా బుధ,గురువారలలో ప్రతిభ కనబరిచి మొదటి విజేతగా నిలిచిన చనుగొండ్ల టీం రూ.15116రూపాయలు పారితోషికంతోఅందుకొన్నారు.రెండవ విజేతగా పెద్దనెలటూరు టీం రూ.12116 రూపాయలు గెలుపొందారు.మూడవ స్థానంలో గంజిళ్ళ,నాలుగవ స్థానంలో బిళ్ళేకల్,ఐదవ స్థానంలో పార్లపల్లె, ఆరవ స్థానంలో ఆదోని టీంలు గెలుపొందాయి.గెలుపొందిన టీంలకు నగదు మరియు మొమ్మెంటం అందించారు. రెండు రోజులపాటు అధ్యంతం అహల్లాదకరంగా జరిగిన ఓపెన్ ఆల్ కబడ్డీ పోటీలకు ప్రజలనుండి చక్కని ఆదరణ లభించిందని, మునుముందు మరిన్ని గ్రామీణ క్రీడాలను నిర్వహిస్తామని కబడ్డీ నిర్వాహకులు బెళగల్ యూత్ ఆర్గనైజర్స్ మరియు పుట్బాల్ యూత్ తెలిపారు.



# అంతర్జాతీయంగా అహోబిలేశుని పారువేట

(మొదటి పేజీ తరువాయి)

చెందిన వారు విదేశాలలో జాబులు,వ్యాపారాలు చేసేవారు అందరూ సహకరిస్తారని అమెరికాలో ఉన్న తెలుగు వారు అంటున్నారు.మొత్తం మీద ఎప్పుడో ఒకసారి అహోబిల నరసింహ స్వామి ప్రపంచ పార్వేట ఉత్సవాలకు వెళ్లి అంతర్జాతీయ స్థాయిలో రికార్డు సృష్టించి తీరుతారని మేజర్ న్యూస్ తో వివిధ దేశాల్లోనీ తెలుగు వారంటున్నారు.. ఇప్పటికి అహోబిలంకు చెందిన సేతు రామన్ పారువేటకు జాతీయ స్థాయి గుర్తింపు కోసం కష్టపడి విజయం సాధిస్తూ... యునెస్కో గుర్తింపు కోసం విశేషంగా కృషి చేస్తున్నట్లు భక్తులు తెలిపారు.. మొత్తం మీద అహోబిలం మఠం ప్రత్యేక అధికారి రామానుజన్,సేతు రామన్ సంయుక్తంగా ప్లాన్ చేస్తే ఏదో ఒక రోజు నరసింహ స్వామి ప్రపంచ పార్వేట ఉత్సవాలు జరిగి తీరుతాయని భక్తులు విశ్వాసం.

# మహానంది క్షేత్రంలో వైభవంగా పారువేట ఉత్సవం

(మొదటి పేజీ తరువాయి)




**గోమాతలకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం,తిరుమంజన సేవా నిర్వహిస్తున్న పండితులు**

రైతుల పాడి పంటల సమృద్ధికై గోమాత పూజలను నిర్వహించారు. సాయంకాలం హనుమద్ వాహనంపై శ్రీసీతరామలక్ష్మణ స్వామి వార్లను కొలువు తీర్చి ఉత్సవం నిర్వహించారు. పర్యవర్ణ కేంద్రం వద్ద స్వామివార్లను కొలువు తీర్చి వేదమంత్రాలతో ఆలయ అధికారులచే పారువేట పూజలను నిర్వహించారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన మహిలలకు మహానందికి చెందిన భవనాశి రమణయ్య దంపతులు బహుమతులు అందజేశారు. అనంతరం యువకులకు పరుగు పందెం నిర్వహించారు. విజేతగా మహానందికి చెందిన చల్ల తేజ నిలిచారు. గురువారం రోజున స్వామి వార్లకు తిరుమంజన సేవా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్ర్యకమంలో ఎఈవో మధు, పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య, డిఆర్‌ఓ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ధిక సంక్షోభంలో రూపాల సంగమేశ్వరం

(మొదటి పేజీ తరువాయి)



వార్షిక నిర్వహణ ఖర్చులు రూ.18 నుండి రూ.20లక్షలకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో సిబ్బంది జీత భత్యాలు చెల్లించడం కూడా అధికారులకు పెనుభారంగా మారింది. రాయలసీమ డిప్యూటీ కమీషనర్, కర్నూలు జిల్లా అసిస్టెంట్ కమీషనర్ కార్యాలయాలకు అత్యంత సమీపంలో ఉన్న ఈ ఆలయం ఇలా లోటు బడ్జెట్‌తో కొట్టు మిట్టాడటం భక్తులను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. గతంలో 2005 నుంచి 2021వరకు ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం ఈ ఆలయాన్ని దత్తత తీసుకుని ఏటా రూ.13లక్షల ఆర్ధిక సాయం అందించేది. ఆ సమయంలో నిర్వహణ సాఫీగా సాగినప్పటికీ దత్తత రద్దు కావడంతో మళ్లీ పాత కష్టాలు మొదలయ్యాయి. ప్రస్తుతం ఆలయానికి రెగ్యులర్ ఈఓ లేకపోవడం, కేవలం ఇంచార్జ్ అధికారితోనే పనులు నెట్టుకురావడం అభివృద్ధికి ఆటంకంగా మారుతోంది. ఆలయానికి చైర్మన్ హోదాలో ఉన్న జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి, ఇక్కడ ఒక రెగ్యులర్ ఈఓను నియమించి ఆలయాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. రాబోయే మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉత్సవ ఏర్పాట్లు చేయాలంటే దాతల సాయం తప్ప మరో మార్గం లేని దుస్థితి నెలకొంది. భక్తుల కోసం సరైన తాగునీరు, శౌచాలయాలు, వసతి గదులు, రవాణా సౌకర్యాలు ప్రచార కార్యక్రమాలు లేవు. ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

టూరిజం శాఖ ద్వారా కూడా నగర వెలుపల, బయట ప్రచార సాధనాలు లేకపోవడంతో భక్తుల దర్శనాలు కానరావడం లేదు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం, జిల్లా ప్రతినిధులు స్పందించి ఈ ఆలయాన్ని మళ్లీ ఏదైనా పెద్ద దేవాలయం దత్తత తీసుకునేలా చర్యలు చేపట్టేలా సౌకర్యాలు, ప్రచారాలు నిర్వహించి అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రజలు కోరుతున్నారు. కలెక్టర్ చొరవ చూపి ఈ క్షేత్రానికి పూర్వ వైభవం తీసుకురావాలని భక్తులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

# రైలు కింద పడి అసిస్టెంట్ ప్రొఫెసర్ మృతి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని కోట్ల రైల్వే స్టేషన్ వద్ద రైలు కింద పడి అసిస్టెంట్ ప్రొఫెసర్ జి రామకృష్ణ (51) మృతిచెందినట్లు శుక్రవారం రైల్వే పోలీసులు తెలిపారు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు గురువారం మధ్యాహ్నం 12గంటల సమయంలో కోట్ల రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని శవం ఉందన్న సమాచారం రావడంతో రైల్వే పోలీసులు అక్కడికి వెళ్లి శవాన్ని మార్చురీకి తరలించారు. మృతుడి వివరాలు సేకరించగా రామకృష్ణ రాయలసీమ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్నాడని, ప్రస్తుతం జొహరాపురం రోడ్డులోని బృందావన్ అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్నాడు. గత ఆరు నెలల క్రితంఅతని భార్య విష్ణు వందనదేవి మరణించడంతో రామకృష్ణ అప్పటి నుండి మనస్తాపానికి గురై గురువారం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. బంధువులు ఇచ్చిన మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

# సిపి ఇంట సంక్రాంతి సంబరాలు

-వేడుకల్లో పాల్గొన్న 80మంది కుటుంబ సభ్యులు
-రెండు రోజుల కార్యక్రమాలకు హాజరైన భూమా అఖిలప్రియ, భార్గవరామ్ దంపతులు



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణం సత్రం వీధిలోని కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ సి. శ్రీనివాసరెడ్డి (వాసు) ఇంటిలో సిపి కుటుంబ సభ్యులు ఆనందోత్సవాల మధ్య సంక్రాంతి వేడుకలను జరుపుకున్నారు. తిమ్మారెడ్డి కుటుంబ సభ్యులు 2026 సంక్రాంతి పర్వదినాన్ని సిపి.వాసు ఇంటి ఆవరణంలో ఘనంగా నిర్వహించి అందరికీ ఆనందాన్ని పంచారు. బోగి సంక్రాంతి కనుమ పండుగ వేడుకల్లో 80 మంది కుటుంబ సభ్యులు కలిసి చాలా ఆనందంగా జరుపుకున్నారు. చిన్నచిన్న కుటుంబములు ఉన్న ఈ రోజుల్లో ఇంత మంది ఒక్కటిగా కలిసి 3 రోజులు పండుగ వేడుకలు నిర్వహించి ఆదర్శంగా నిలిచారు. కర్నూలు, హైదరాబాద్, రాజమండ్రి బెంగుళూరు వంటి పట్టణాల నుండి వచ్చిన బంధువులంతా మూడు రోజులపాటు పండుగ సంబరాల్లో మునిగిపోయారు. కేవలం పండుగకే పరిమితం కాకుండా వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ రామ్ దంపతులు రెండు రోజులు హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణ తెచ్చారు.

# సాంప్రదాయాలకు ప్రతీక ముగ్గులు

– ఘనంగా సంక్రాంతి వేడుకలు
– ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు



గెలుపొందిన విజేతలకు బహుతులు అందజేస్తున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలకు ముగ్గులు ప్రతీకగా నిలుస్తాయని, ప్రతి ఒక్కరు బాధ్యతగా తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు తెలియజేయాలని ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్ అన్నారు. గురువారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఏకలవ్యనగర్‌లో ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రత్యేక బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి శిరీష, రెండవ బహుమతి వేదశృతి, మూడవ బహుమతి అఖిల, 4వ బహుమతి లీలావతిలు గెలుపొందగా మహిళ సంఘం అధ్యక్షురాలు గుంజ దానమ్మ, సంపంగి రాధమ్మ, స్వర్ణలత, బాలమ్మలు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘ జిల్లా కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే ప్రతి ఒక్కరికి గుర్తుకొచ్చేది ముగ్గులేనని అన్నారు. మూడు రోజుల పాటు జరుపుకునే సంక్రాంతికి ఇంటి ముంగిళ్ళలో మహిళలు రక రకాల రంగువళ్లులు రంగులతో వేస్తారని అన్నారు. ముగ్గులలో గొబ్బెమ్మలు పెట్టి అంత్యత భక్తి శ్రద్దలతో సిరిసంపదలను ఆహ్వానిస్తు పూజలు చేస్తారన్నారు. సంక్రాంతి అంటేనే రైతు పండగ అని, ఆరుకాలం కష్టపడి పండించిన ధాన్యం ఇంటికి చేర్చుకొని ఇంటి నిండ ధాన్య రాశులు నింపుకొని సంస్కృతి సాంప్రదాయాల మధ్య జరుపుకునే పండుగ సంక్రాంతి అని అన్నారు. నేటి ఆధునిక పోకడలతో సంప్రదాయాలు మరుగున పడిపోతున్నాయని, భావి తరాలు సంక్రాంతి అంటే ఏమిటో కంప్యూటర్‌లో తెలుసుకోవాల్సిన దుస్థితి రాకూడదనే ఉద్దేశ్యంతో సంక్రాంతికి ప్రతీకగా నిలనిచే ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రోత్సహక బహుమతులు అందజేయడం జరిగింద న్నారు. ప్రతి ఒక్కరు తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను తమ పిల్లలకు వివరిస్తు పాటించేలా చేస్తు వాటిని కాపాడాలని ఆయన కోరారు.

# హెబ్బటంలో హెూరాహెూరీగా కబడ్డీ, క్రికెట్ పోటీలు

**హెూళగుంద, మేజర్ న్యూస్:** టీడీపి తాలూకా ఇంచార్జ్ వైకుంఠం జ్యోతిఆదేశాల మేరకుహెూళగుంద మండలం హెబ్బటం గ్రామంలో వివిఆర్ టిమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.సంక్రాంతి సంబరాల్లో భాగంగా, కబడ్డీ,క్రికెట్ శుక్రవారం ఫైనల్ టోర్నమెంట్ లు ఉత్సాహభరితంగా హెూరాహెూరీగా కొనసాగాయి. జట్ల మధ్య పోటీ రసవత్తరంగాజరిగాయి. ఈ పోటీల్లో ప్రతిభావంతమైన కబడ్డీ జట్లు, క్రికెట్ జట్లు పరస్పరం నువ్వా నేనా అనే విధంగా తలపడుతూ ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేశాయి.గెలుపే లక్ష్యంగా క్రీడాకారులు అద్భుతమైన రైడ్లు, సమయోచిత టాకిల్స్‌తో, ఫోర్ లు, సిక్స్ లతో తమ ప్రతిభను చాటారు.మ్యాచ్ చివరి నిమిషం వరకూ ఉత్కంఠ భరితంగా సాగి క్రీడాభిమానులను ఆకట్టుకున్నాయి.అలాగే గెలుపొందిన జట్లుకు కబ్బడి టీమ్ కు మొదటి బహుమతి రూ.8000, రెండవ బహుమతి రూ.5000లును అలాగే క్రికెట్ టీమ్ ఇరు జట్టులకు క్రికెట్ కిట్లు ను విన్నర్, రన్నర్ టీమ్‌లకు అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో టిడిపి మండల కోశాధికారి వీరసేన రెడ్డి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోపాల్,ఉప సర్పంచ్ సవారప్ప, క్లస్టర్ 1 ఇంచార్జ్ మల్లికార్జున, గ్రామ ఉపాధ్యక్షులు నాగయ్య,బూత్ కన్వీనర్ లు శేక్షవాలి, బీజేపీ కాళప్ప,పిన్ని కృష్ణ,మాణిక్య, కుమ్మరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ట్రోఫీ ని అందిస్తున్నాం టిడిపి నాయకులు

# రంగవల్లులతో కళకళలాడిన పీవీ నగర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నంద్యాల పట్టణంలోని పీవీ నగర్‌లో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీ సందర్శకులను ఆకట్టుకుంది. శుక్రవారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు పాల్గొన్నారు. ఇళ్ళ ముందు గొబ్బెమ్మలు, పలు రంగులతో తీర్చిదిద్దిన ముగ్గులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. అనంతరం పీవీ నగర్ ఆంజనేయస్వామి గుడి ప్రాంగణంలో చింతలపల్లి వాసు నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో ముగ్గులు వేసిన మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. విజేతలుగా నిలిచిన మహిళలకు చీరెలు, విలువైన వస్తువులను అతిధుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగు సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా కాలనీ మహిళలు సందేశాత్మకమైన ముగ్గులు వేసి సంక్రాంతి శోభ తెచ్చారు. ఈసందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముగ్గులు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. యువతులు వేసిన ముగ్గులు సంక్రాంతి శోభను మరింత పెంచాయన్నారు. బసవన్న గుడి ప్రధాన అర్చకులు శశిభూషణ్ సిద్దాంతి మాట్లాడుతూ మకర సంక్రాంతి మకర సంక్రమణం సకల శుభకరణం అన్నారు. ఈకార్యక్రమంలో వంకదారి గోపాలకృష్ణ, మరాం శేషయ్య, సుబ్బారావులు మాట్లాడుతూ కాలనీవాసులు సాంప్రదాయ పండుగలు గౌరవిస్తూ ఘనంగా జరుపుకోవడం శుభసూచకం అన్నారు. చింతలపల్లి వాసు మాట్లాడుతూ దాతల సహకారంతో గత ఐదు సంవత్సరాలుగా హిందూ మహిళల్లో సాంస్కృతిక చైతన్యాన్ని పెంచడానికి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. వరలక్ష్మి, సునంద, రాజేశ్వరి, రమాదేవి, నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అన్నెం శ్రీనివాసరెడ్డి, సురేష్‌రెడ్డి, నరసింహ, రమణ, ఆనంద్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ఢీకొని మహిళ మృతి

**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండలంలోని వాడాల గ్రామంలో జీవమ్మ (50) అనే మహిళ బైక్ ఢీకొని మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది ఎస్సై తిరుపాలు తెలిపిన వివరాల మేరకు ఈనెల 15న వాడాల గ్రామంలో వారపు సంత జరుగుతుండగా ఆమె కూరగాయలతో ఇంటికి వెళ్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన గుర్రప్ప అనే వ్యక్తి ప్రమాదవశాత్తు బైక్ ఢీకొనింది దీంతో ఆమెకు తీవ్ర గాయం అయింది వెంటనే చికిత్స కోసం నంద్యాలకు తరలించారు చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందింది మృతురాలికి ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు మాధవరం బాలరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహానికి పంచనామ నిర్వహించి బంధువులకు మృతదేహాన్ని అప్పగించారు.

# వాల్మీకి ఉద్యోగుల సంఘం ఏర్పాటు



సమావేశంలో మాట్లాడుతున్న వాల్మీకి నాయకులు

**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి మండలంలో వాల్మీకి బోయ ఉద్యోగుల సంఘాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు రాష్ట్ర వాల్మీకి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదిర్శి డా.బోయ లక్ష్మీనారాయణ సహాయ కార్యదర్శి నల్లబోతుల రంఘునాథ్ తెలిపారు. ఈసందర్భంగా వాల్మీకి ఉద్యోగులతో సమీక్షా సమావేశంను నిర్వహించారు. రెవెన్యూ అధికారి శ్రీనివాసులు ఉపాధ్యాయుడు పులుసు నారాయణ, కండెక్టర్ రాముడు, విఆర్‌ఓ మారెన్న, రామంజి మాట్లాడుతూ కోసిగిలో వాల్మీకి కులానికి సంబంధించి ప్రతి ఉద్యోగస్తుడు ఈ సంఘంలో చేరాలన్నారు. ప్రతి కులానికి ఉద్యోగు సంఘాలు ఉన్నాయని కోసిగిలో మాత్రం వాల్మీకి ఉద్యోగుల సంఘం లేదని వారు తెలిపారు. ఈసంఘం ద్వారా రాష్ట్రంలో జరుగబోయే వాల్మీకుల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికై ఈ సంఘం ఉపయోగ పడుతుందన్నారు. అలాగే విద్య పరంగా తమతోటి వాల్మీకి యువతీయువకులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తూ విద్యాభివృద్ధికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, కేశవ్, రైల్వే అధికారి చింతలగేని సూరి, తిమ్మారెడ్డి, వీరస్వామి, వందగల్లు వెంకట్‌స్వామి, వీరేష్ పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు శ్రీహిత

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :**



శ్రీహిత, ఫుట్‌బాల్ క్రీడాకారిణి

ఈ నెల 21 నుంచి 28వరకు మణిపూర్‌లో జరగబోయే 69వ జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫుట్‌బాల్ పోటీలకు బి క్యాంపుకు చెందిన శ్రీహిత ఎంపికైంది. ఈ సందర్భంగా శిక్షకులు బ్రహ్మకుమార్, పాల్ విజయ్‌కుమార్‌లు మాట్లాడుతూ గతేడాది అక్టోబరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిందన్నారు. శ్రీహిత ప్రస్తుతం నారాయణ జూనియర్ కళాశాలో మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తుంది.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :**



మృతిచెందిన గుర్తు తెలియని వ్యక్తి

పుల్లూరు టోల్‌గేట్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందినట్లు తాలుక పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పుల్లూరు టోల్‌గేట్ సమీపంలో రోడ్డు దాటుతున్న గుర్తు తెలియనివ్యక్తిని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతించెందాడు. మృతుడికి 25-30సం॥ల వయసు ఉంటుందని, చామన చాయ రంగు, ఎడమ చేయి మణికట్టుపై ఓం, జిపి అనే ఇంగ్లీష్ అక్షరాలు పచ్చబొట్లు ఉన్నట్లు తెలిపారు. మృతుడి గురించి ఎవరికైనా వివరాలు, సమాచారం తెలిస్తే కర్నూలు తాలుక పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్‌లు 9121101063, 8919668119ను సంప్రదించాలన్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం

**చాగలమర్రి మేజర్ న్యూస్ :** మండలంలోని మల్లెవేముల ఎస్సీ కాలనీలో సంక్రాంతి పండగలోని బాగమైన కనుమను పురస్కరించుకొని శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నరసింహ, లక్ష్మీ ఓబులేసు మాట్లాడుతూ కాలనీకి చెందిన ఏడు మంది మహిళలు ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారన్నారు.ఈ పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన మహేశ్వరికి హాట్ బాక్స్ అందజేశారు. అలాగే పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతులను అందజేశారు.కాలనీవాసులు,మహిళలు పాల్గొన్నారు.

## నరసింహ స్వామి దీక్షలు ప్రారంభం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శుక్రవారం నరసింహస్వామి దీక్షలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయాన్నే ఉత్సవమూర్తులైన శ్రీ జ్వాల నరసింహ స్వామి ప్రహ్లాద వరద స్వాములకు పూజలు నిర్వహిం చిన అనంతరం సుదూర ప్రాంతాల నుండి వచ్చిన నరసింహ స్వామి భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు, అర్చక బృందం సుదర్శన హెూమం నిర్వహించి నరసింహ స్వామి మాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి ఎల్ ఎన్ రామాను జన్ ఆధ్వర్యంలో ప్రహ్లాద వరదస్వామిని దరువాహనంపై ఆశీనులను చేసి అహెూబిల మాడవీధుల గుండా నరసింహ స్వామి మాల దీక్ష పరులతో గ్రామోత్సవం నిర్వహించారు.

## వైభవంగా శ్రీ గంగా పార్వతీ నాగేశ్వరస్వామి రథోత్సవం

**పగిడ్యాల మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుంగా పురస్కరించుకొని మండల పరిధిలోని పడమర ప్రాతకోట గ్రామంలో శ్రీ అన్నపూర్ణ కాశీశ్వర స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. అలాగే తూర్పు ప్రాతకోట గ్రామంలోని శ్రీ శ్రీ గంగా పార్వతీ నాగేశ్వర స్వామి రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికిఎమ్మెల్యే జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జి మాండ్ర శివా నందరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పల్లకిలోని ఉత్సవాన్ని రథోత్సవం పై స్వామి ప్రతిష్టించిన అనంతరం హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులు రథోత్సవానికి ముందు లాగుతూ పురవీధుల గుండా బాజా భజంత్రీలు మేళతాళాలతో ఊరేగించారు. శ్రీ అన్నపూర్ణ కాశీశ్వర, శ్రీ గంగా పార్వతి నాగేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమం తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తిరుణాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం సూచనల మేరకు ముచ్చుమర్రి ఎస్సై నరేంద్ర ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.



## వైభవంగా శ్రీవేంకటేశ్వరస్వామి రథోత్సవం



శ్రీవెంకటేశ్వరస్వామి రథోత్సవం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సంజీవనగర్ కోదండ రామాలయం శ్రీభగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో శ్రీభూదేవి శ్రీదేవి సహిత శ్రీవెంకటేశ్వరస్వామి ర థోత్స వం అత్యంత వైభంగా కొనసాగింది. ఈకార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ పాల్గొన్నారు. అనంతరం ఎన్ఎండి ఫిరోజ్ స్వామివారిని దర్శించుకుని నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు. రామాలయం నుంచి ఊరేగింపుగా శ్రీనివాససెంటర్ వరకు డప్పు వాయిద్యాలతో, నృత్యాలతో రథోత్సవం కొనసాగింది. ఈకార్యక్రమంలో అశోక్‌కుమార్, ఉప్పరి సురేష్‌కుమార్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా చెన్నకేశవస్వామి గ్రామోత్సవం

**సంజామలమేజర్,న్యూస్ః** మకర సంక్రాంతి పండగను పురస్కరించుకొని ముదిగేడు గ్రామంలో చెన్నకేశవస్వామి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శుక్రవారం పారువేట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పురవీధుల గుండా ఊరేగి స్తూ స్వామి వారిని స్మరించుకుంటూ డప్పు వాయిద్యాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాచన రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ అరుణమ్మ , ఉప సర్పంచ్ బాష, టీడీపీ నాయకులు ముడియం రాజగోపాల్ రెడ్డి, పెద్ద దస్తగిరి, ముడియం దర్శన్ రెడ్డి, సోమల రామిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీచౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు సత్యసాయి జిల్లా గోరంట్ల వాస్తవ్యులు కోటికి ప్రదీప్‌కుమార్ వారి ధర్మపత్ని తేజేశ్వని వారి కుటుంబ సభ్యులు అమ్మవారి ఆలయ అభివృద్ధి కొరకు రూ. 30వేల రూపాయలను ఆలయ కమిటీ ఛైర్మెన్ నాగార్జున రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేద పండితులకు అందజేశారు. ఆలయ అర్చకులు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

## ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ

**తుగ్గలి ,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రామలింగాయపల్లె గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలైన వారికి మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు నబి రసూల్ శుక్రవారం బహుమతులను అందించారు. ముగ్గుల పోటీలలో గ్రామస్తులంతా పాల్గొని ముగ్గులు వేశారు. ముగ్గుల పోటీలలో విజేతులైన వారి కి బహుమతులు ఇవ్వడంతో పాటు పాల్గొన్న వారందరూ కూడా ఆయన బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నబి రసూల్ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల్లో ఉన్న తమ గ్రామస్తులంతా పండగకు గ్రామానికి వస్తారని, వచ్చిన వారంతా ఒకే చోట కలవాలని ఉద్దేశంతో తాను ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.



## జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు రిడ్జ్ పాఠశాల విద్యార్థులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** లక్ష్మీపురంలోని రిడ్జ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు గత ఏడాది డిసెంబరు 27, 28వ తేదీలలో గుంటూరు జిల్లాలోని తెనాలలో జరిగిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో చక్కటి ప్రతిభను కనబరిచి ఈ నెల 18నుండి 23వరకు రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగే జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు పాఠశాల సిఈఓ గోపినాథ్ తెలిపారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ రిడ్జ్ పాఠశాలకు చెందిన క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం చాలా గర్వించదగ్గ విషయమన్నారు. మరింత కృషి చేసి ఉన్నత స్థాయిలో విజయం సాధించాలని కోరారు. కోసిఈఓ సౌమ్య గోపినాథ్ మాట్లాడుతూ తైక్వాండో సాధన ద్వారా విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెరుగుతాయన్నారు. విద్యార్థి ప్రతిభకు కారకులైన తైక్వాండో మాస్టర్ సుందర్ రాజును వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రాజేంద్రన్, ప్రిన్సిపల్ రాజ్ కమల్, హెచ్‌ఓడి నాగేంద్ర, శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాఠశాల సిఈఓ గోపినాథ్

## మండలంలో ఘనంగా రెండు పండగుల సంబరాలు

**–బాదుల్లా స్వామి సరిగెత్తు,శ్రీ లక్ష్మీవేంకట వరదరాజు స్వామి ఊరేగింపు**





చావిడిలో కొలువుదీరిన చిన్నబాదుల్లాస్వామి, పెద్దబాదుల్లా స్వామి,శ్రీ లక్ష్మీవేంకట వరదరాజు స్వామి ఊరేగింపు దృశ్యం

**బండిఆత్మకూరు,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పెద్దదేవలాపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామంలో వెలిసిన శ్రీ చిన్నబాదుద్లా స్వామి, శ్రీ పెద్దబాదుల్లా స్వామి మరియు మునిమంద లింగమయ్య స్వామి వార్ల సరిగెత్తు భక్తి శ్రద్ధల మధ్య మూడు రోజుల నుంచి ప్రత్యేక పాతేహాలు నిర్వహించి ఘనంగా జరిపారు. శుక్రవారం సాయంత్రం గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్లడం జరిగింది. ఎక్కడా లేని విధంగా సంక్రాంతి పండుగ సందర్భంగా చావిడిలో పీర్లను కొలువుదీర్చారు. గ్రామంలోని ఇళ్లన్నీ బంధువులతో కలకలలాడాయి. ఓ వైపు సంక్రాంతి పండుగ మరోవైపు సరిగెత్తు సందర్భంగా గ్రామంలో మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి ఒంగోలు వృషభాల బలప్రదర్శన పోటీలు, కబడ్డీ పోటీలు, పొట్టేళ్ల పందాలు, ఆడ పడుచులకు ముగ్గుల పోటీలు, తదితర పోటీలతో జనం సంతోషంగా గడిపారు. చుట్టు పక్కల గ్రామాల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి వచ్చి శ్రీ బాదుల్లా స్వామి, శ్రీ మునిమంద లింగమయ్య స్వామి వార్లకు మొక్కులు తీర్చుకున్నారు. శుక్రవారం సాయంత్రం వందలాది భక్తజనం సందోహం మధ్య శ్రీ చిన్నబాదుల్లా స్వామి, శ్రీ పెద్దబాదుల్లా స్వామి (పీర్లు) వార్లను గ్రామంలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. సరిగెత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బండిఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా మూడు రోజులపాటు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆరుగాలం శ్రమించే రైతన్న పంట ఇంటికి చేరడంతో కుటుంబ సభ్యులంతా ఒకచోటికిచేరుకొని పండుగనుఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని మహిళలు ఇండ్ల ముందు గొబ్బెమ్మలు, నవధాన్యాలు, రంగు రంగుల ముగ్గులతో అలంకరించారు. ఈ సం దర్భంగా మండలంలోని మద్దూరులో ఆలయ ఈఓ సాయిచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వరస్వామీ ఉత్సవ విగ్రహాలను ఊరేగి ంచి పారువేట నిర్వహించి విజేతైన నాగేంద్రను గ్రామ పెద్దలు పూల మాలతో సత్కరించారు. అలాగే మల్లెవేముల గ్రామంలో సంజీవరాయ,చెన్నకేశవ,భీమలింగేశ్వర స్వామీ,ముత్యాలపాడు లో మూర్తి నరసింహస్వామీ,గొడెగనూర్ పట్టాభి రామస్వామి ,పెద్దవంగలి గ్రామాలలో సీతారామలక్ష్మణ ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. గొడెగనూరులో నిర్వహించిన పారువేటలో విజేతైన స్వామిరెడ్డిని చిన్న భోదనం కృష్ణారెడ్డి లను గ్రామ పెద్దలు అభినందించారు. పర్వదినాన్ని పుర్కష్కరించుకొని గ్రామాలలో ఏర్పాటు చేసిన చెక్కభజనలు,కోలాటాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఈదుల సరోజమ్మ కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాగార్జున యాదవ్, గొడుగునూరులో గ్రామ పెద్దలు, రమణారెడ్డి బ్రహ్మానంద రెడ్డి, ఓబుల్ రెడ్డి, నరసింహారెడ్డి జ్యోతిష్వరెడ్డి, మల్లారెడ్డి, స్వామి రెడ్డి దస్తగిరి రెడ్డి ఆయా గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలతో పండుగ వాతావరణం

**- సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో ముగ్గుల పోటీలు**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దకడుబూరు మండల పరిధిలోని బసలదొడ్డి. ముచ్చిగేరి. మేకడోనా తదతర గ్రామాల్లో తెలుగు దేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారంమహిళలకు బాలబాలికలకు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి మల్లికార్జున మాట్లాడుతూ గ్రామీణా ప్రాంతాల్లో సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ మహిళల్లో ఉత్సాహాన్ని పెంపొందించేం దుకు ముగ్గాపోటీలు కార్యక్ర మాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ముగ్గుల పోటీల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని తమ తమ ప్రతిభను ప్రదర్శించారు. అంతేకాకుండా రంగురంగుల ముగ్గులతో గ్రామాల్లో పండుగ కళతో మెరిశాయి. పోటీల్లో విజయం సాధించిన మహిళలకు తెలుగుదేశం పార్టీ నాయకులు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులుదశరథరాముడు, అంజి, మెట్రో రామాంజనేయులు, రఘవరెడ్డి, వడ్ల ఖాజా, బెల్లంఈరన్న. బుట్టి నరసయ్య, శ్రీనివాసులు మహిళాలు టీడీపీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొని పోటీలను వీక్షించి గెలిచిన మహిళలను అభినందించారు. సంక్రాంతి పండుగను సామూహికంగా ఆనందంగా జరుపుకుంటూ గ్రామాల్లో ఐక్యతను పెంచేలా ఇలాంటి కార్యక్రమం నిర్వహించిన గ్రామ టిడిపి నాయకులను పెద్దకడబూరు మండల అధ్యక్షుడు గవిగట్టు మల్లికార్జున అభినందించారు.



## వైసిపి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పోటీలు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని కేతవరం గ్రామంలో వైసిపి సర్పంచ్ గోవర్ధన్, గ్రామ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో మహిళలకు తాడు లాగుడు, ముగ్గులు, కుర్చీలు, యువకులకు ట్రాక్టర్ రివర్స్, స్లో బైక్, వాలీబాల్, చిన్నారులకు ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు జీకె వెంగన్న, వైస్ ఎంపిపి పద్మనాభ రెడ్డి, హుస్సేనాపురం మాజీ సింగిల్ విండో ఛైర్మన్ నాగతిరుపాలుతో పాటు పలువురు పాల్గొని విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ముగ్గుల పోటీల్లో పాల్గొని సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలిపే రంగురంగుల ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా తెలుగువారు సంక్రాంతి పండుగను నిర్వహిస్తారని, ఇలాంటి పోటీలతో అందరు ఒకేచోట కలిసి మానవ సంబంధాల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కృష్ణారెడ్డి, చంద్రారెడ్డి, కృష్ణ, మేకల సిద్దయ్య, బాల మద్దిలేటి, రామకృష్ణ, హోటల్ రాముడు, నాగన్న, అల్లా బకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుంది

- గుండెపోటు తక్షణ చికిత్సకు ఆసుపత్రిలో ఏర్పాటు
- వైద్యుల పనితీరు పట్ల ఎమ్మెల్యే బీవీ అభినందనలు




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్,మేజర్‌న్యూస్:** ఎమ్మిగనూరు వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని అయన సందర్శించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ ప్రత్యేకంగా స్టేమి ప్రోగ్రామ్ కింద గుండెపోటు బాధితులకు అందించాల్సిన టెనెక్టేస్ ఇంజెక్షన్లు ఒక్కోటి రూ.40 వేల నుండి రూ.50 వేలు విలువైనవ నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిని ప్రస్తుతం ఉన్న 50 పడకల నుంచి 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడం, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం, అధికంగా ప్రసవాలు చేయడం, గుండెపోటు మరియు హార్ట్ స్ట్రోక్ కేసులకు తక్షణ చికిత్స వంటి అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. ఎమ్మిగనూరు సీసీ హెచ్ ఆసుపత్రిని అత్యవసర వైద్య సేవలు అందించే కేంద్రంగా తీర్చిదిద్దుతామని, ముఖ్యంగా క్రిటికల్ కేసులకు తక్షణ స్పందన ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తున్న డాక్టర్లు మరియు వైద్య సిబ్బందిని అభినందించారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆది నాగేష్, వైద్యులు మల్లికార్జున, చిరంజీవి, హెచ్ డిసి సభ్యులు రామకృష్ణ నాయుడు, సురేష్ చౌదరి, అంబేద్కర్ పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు



తెప్పోస్తవం పాల్గొన్న గ్రామ ప్రజలు



చిన్నారులకు బహుమతులు అందిస్తున్న పి వెంకటరమణ, టి నరేష్

**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో గురువారం సంక్రాంతి వేడుకలు గ్రామ పెద్దలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఏడాది పొడవున పనుల పరుగులో మునిగిపోయిన కుటుంబాలు సంక్రాంతి పండగలో ఒకేచోట చెరీ ఆనందాన్ని పంచుకుంటున్నాయి సంప్రదాయం, అనుబంధం, సంస్కృతి అన్ని కలిసే సంక్రాతి పండగ గా పిలుచుకుంటారుమహిళలు తెల్లవారుజామున లోగిళ్లను శుభ్రం చేసి పిండి ముగ్గులు వేసి వాటిపై పువ్వులు చళుతు గ్రశీముగ్గులపైన పెడతో చేసిన గోబ్బేమ్మ లను ఉంచుతారు ఈ గోబ్బేమ్మలు పల్లె సంస్కృతి కి ప్రతికగా నిలుస్తాయిప్రతి ఇళ్ళు పండుగ వేదికలా మారుతుంది గ్రామంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పండగ కోసం ఉద్యోగాలకోసం దూరప్రాంతంలో కుటుంబాలతో కలసి గ్రామానికి చేసుకుంటారు సంక్రాంతి అంటే బంధువుల కలయిక ఒకేచోట కుటుంబం అంత కూర్చొని భోజనం చేయడం ఈ పండగ ప్రత్యేకత పాత జ్ఞాపకాలు కొత్తకలయికలు నవ్వులు అన్ని కలిపి సంక్రాతి పండగను మరింత మధురంగా మారుస్తాయి ఆధునిక జీవన శైలిలో ఎంత మారిన గ్రామంలో సంక్రాంతి పండగ సంబరాలు తెలుగు సంప్రదాయాలు బలంగా కనిపిస్తాయిగ్రామ సంక్రాంతి అంటే ఒక సంబరమే కాదు ఒక అనుభూతి పాత దాన్ని వదలి కొత్త దనానికి స్వాగతం పలికే పండగ సంక్రాంతి గ్రామంలో సంక్రాంతి పండగ వేడుకలనుఅందరు ఒకే చోట చేరి పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగాజరుపుకుంటారు గ్రామంలో తెప్పోస్తవం కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణ నిలుస్తుంది మహిళలకు ముగ్గుల పోటీలు చిన్నారులకు కబడ్డీ ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది ఆటల పోటీలలో గెలుపొందిన చిన్నారులకు గ్రామ పెద్దలు పువ్వాడ వెంకట రమణ, తమ్మినేని నరేష్ ల ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమం లో పువ్వాడ వెంకట రమణ, తమ్మినేని నరేష్ గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

# భక్తి శ్రద్ధలతో మౌలాలి స్వామి ఉరుసు



గుర్రంపై గ్రామంలో ఊరేగింపు చేస్తున్న గ్రామస్తులు

**తుగ్గలి,మేజర్ న్యూస్:** మండలం పరిధిలోనే ఉప్పర్లపల్లి గ్రామంలో శుక్రవారం మౌలాలి స్వామి ఉరుసు భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా జరిగింది. మౌలాలి స్వామి దర్గా ధర్మకర్తలు కే. సుధాకర్ రెడ్డి, కే. శ్రీనివాస్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గ్రామంలోనే ప్రజలందరూ మౌలాలి స్వామి దర్గా కు వెళ్లిపూజలు నిర్వహించి తమమొక్కలు తీర్చుకున్నారు. అలాగే మౌలాలి స్వామిను గుర్రంపై గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. మౌలాలి స్వామికి ప్రతి ఇంటి వద్దపూజలు నిర్వహించారు. ఉప్పర్లపల్లి గ్రామం తో పాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు కూడా ఉరుసులో పాల్గొని మౌలాలి స్వామిని దర్శించుకుని తమ మొక్కలు తీర్చుకున్నారు. సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ రామాంజనేయులు, సొసైటీ చైర్మన్ అప్పా వేణుగోపాల్, మాజీ సర్పంచ్ శ్రీనివాస గౌడ్, పోస్ట్మాస్టర్ అప్పా వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు ఈశ్వరయ్య, నీలా ప్రసాద్, నీలా మనోహర్,అప్పా జగన్మోహన్, ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వనాథ్, వీఆర్ఏ లు రమేష్, వేణు, తదితరులతో పాటు గ్రామ ప్రజలు మౌలాలి స్వామి దర్గాను దర్శించుకుని పూజలు చేశారు. జొన్నగిరి ఎస్సై ఎన్. సి. మల్లికార్జున ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మౌలాలి స్వామి దర్గా కార్యకర్తలు భాస్కర్, పీరా, హెచ్. డి .రామకృష్ణారెడ్డి, లాలుసహాబ్ తదితరులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం



విజేతలతో రమేష్ నాయుడు, ఎస్.ఐ శ్రీకాంత్

**దొర్నిపాడు, మేజర్‌న్యూస్:** క్రీడల ద్వార మానసిక ఉల్లాసం కలుగుతుందని టీడీపీ నాయకుడు అడ్వకేట్ కాకర్ల రమేష్ చౌదరి అన్నారు. గురువారం మండల పరిధిలోని బుర్రారెడ్డిపల్లె గ్రామంలోని మస్తాన్ స్వామి దర్గా ఆవరణంలో నిర్వహించిన మండల స్థాయి షటిల్ బాట్మింటన్ పోటీలను ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో యువకులు క్రీడలపట్ల ఆసక్తి చూపాలని ఈ క్రీడలు ఆడటం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు క్రమశిక్షణ మంచి నడవడిక స్నేహం కలుగుతాయని ఆయన అన్నారు. క్రీడలను ప్రోత్సహించడంలో తాము ఎల్లప్పుడు ముందుంటామని ఆయన తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్.ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ షటిల్ బాట్మింటన్ నిర్వహించడం చాలా సతోషించదగ్గ విషయమని క్రీడల్లో యువకులు పాల్గొని మానసిక ఉల్లాసం పెంచుకోవాలని ఆయన అన్నారు. గ్రామం లో అందరూ కలిసి మంచి వాతావరణంలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందించదగ్గ విషయమని ఆయన అన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి దాత కకర్ల రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో మొదటి బహుమతి వెంక టేష్, మనోజ్, రెండవ బహుమతి శ్రీను, బాష, మూడవ బహుమతి సునీల్, రాజా మోహన్‌లకు అందజేశారు. అడ్వకేట్ కాకర్ల రమేష్ చౌదరి, ఎస్.ఐ శ్రీకాంత్, ఆర్గనైజర్ కాకర్ల శ్రీనివాసులు, డాక్టర్ సుదర్శన్ రెడ్డి, గుంతపాటి పుల్లారెడ్డి, భాస్కర్‌నాయుడు, లింగూట్ల రమేష్, మల్లికార్జున రెడ్డి, నారపు రెడ్డి, హుసేన్ వలి, బాల పెద్దయ్య, గ్రామ ప్రజలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఇద్దరు మహిళా దొంగలు అరెస్టు



మహిళా దొంగలను చూపుతున్న సిఐ విక్రమ సింహ

కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ : నగరంలోని ఆర్టీసి బస్టాండ్‌లో కోయిలకుంట్లకు చెందిన మహిళ శారద బ్యాగ్‌లో 9తులాల బంగారం దొంగలించిన మహారాష్ట్ర అకోల జిల్లాకు చెందిన ఇద్దరు మహిళా దొంగలను అరెస్టు చేసినట్లు నాల్గవ పట్టణ సిఐ విక్రమ సింహ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు గత ఏడాది నవంబరు 30వ తేదీన కోయిలకుంట్లకు చెందిన శారద అనే మహిళ తన భర్తతో కలిసి హైదరాబాద్ నుండి కర్నూలు బస్టాండ్‌కు వచ్చి కర్నూలు నుండి కోయిలకుంట్లకు వెళ్లడానికి బస్సులో వేచి ఉండగా ఇద్దరు మహిళలు రోజీ సుల్తానా, షేక్ రఫీకాలు బస్సు ఎక్కే సమయంలో శారదకు ఒకరు అడ్డంగా నిలబడి వెనుక నుండి మరో మహిళ బ్యాగులో ఉన్న 9తులాల బంగారు నగలను దొంగలించి పరారయ్యారు. శారద ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిసి ఫుటేజ్ ఆధారంగా వివిధ రాష్ట్రాలకు మహిళల ఫోటోలు పంపినా ఆచూకీ లభించలేదు. సంక్రాంతి సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దొంగలను నిరోధించేందుకు 4వ పట్టణ పోలీసులు మఫ్టీలో బస్టాండ్‌లో ఉండగా వీరిద్దరు కనబడడంతో ఇద్దరిని అరెస్టు చేసి వారిని విచారించగా నేరం ఒప్పుకుని హైదరాబాద్‌లో 9తులాల బంగారం విక్రయించినట్లు సిఐ తెలిపారు. దీంతో ఆ బంగారాన్ని రికవరీ చేసేందుకు ఓ ఎస్ఐ, సిబ్బందితో హైదరాబాద్‌కు పంపడం జరిగిందన్నారు. చాకచక్యంగా ఇద్దరి మహిళలను పట్టుకున్న సిబ్బంది సుబ్బరాయుడు, ఈశ్వర్, మురళీధర్, జీనస్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి, సుబ్బరాయుడు, జీనస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తాం



క్రీడాకారులను అభినందిస్తున్న టీజీ వెంకటేష్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ప్రతిభ గల క్రీడాకారులను, క్రీడలను ప్రోత్సహించడమే టిజీవి సంస్థల లక్ష్యమని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ అన్నారు. ఇటీవల ఆత్రేయపురంలో జరిగిన జాతీయస్థాయి డ్రాగన్ బోట్ పోటీల్లో టీజీ వెంకటేష్ కర్నూలు బోటింగ్ క్లబ్ జట్టు పాల్గొని రెండోస్థానం సాధించడంతో శుక్రవారం నగరంలోని తన కార్యాలయంలో ఆయన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ తాను మంత్రిగా ఉన్న సమయంలో నగరవనం, చెరువు అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు. టీజీవి డ్రాగన్ బోట్ క్లబ్ క్రీడాకారులు మంచి ప్రతిభ చూపి జాతీయ స్థాయిలో రాణించడం శుభ పరిణామం అన్నారు. జట్టు సభ్యులందరికి స్పోర్ట్స్ కిట్లను, బహుమతులను టీజీవి సంస్థల నుండి అందిస్తానని ప్రకటించారు. చెడు వ్యసనాల బారిన పడకుండా క్రమశిక్షణతో అంకితభావంతో సాధన చేసి క్రీడా రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌సి వాటర్ స్పోర్ట్స్ శిక్షకుడు చంద్రశేఖర్, రాష్ట్ర డ్రాగన్ బోట్ అసోసియేషన్ కార్యదర్శి అవినాష్ శెట్టి, ఉపాధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గోనెగండ్లలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి రోజు మహిళలు తెల్లవారు జామునసే ఇండ్లముందు రంగుల ముగ్గులను వేసి బోగి మంటలను ఏర్పాటు చేసుకొని ఒకరినొకరు సంక్రాంతి శుభాకాంక్షలుతెలుపుకున్నారు. గ్రామంలోని చింతలామ సిని నల్లారెడ్డి స్వామి, ఈశ్వరదేవాలయం, సీతారామాంజినేయస్వామి దేవాలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ పొలాల్లో పండిన ధాన్యం, ఇండ్లలో ఉన్న పాడినిదేవాలయాల్లోని దేవుళ్లకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మకర సంక్రాంతి రోజు సంక్రాంతి పురుషుడు ఏ వాహనంపై వెళ్లాడు వచ్చే ఏడాది మకర సంక్రాంతి వరకు ఎలా భవిష్యత్ ఉంటుందిని సంక్రాంతి పురుషుని లక్షణాలను ప్రజలకు ఈశ్వరదేవాలయంలో వీరశైవ మఠం పీఠాధిపతి శివయ్య స్వామి వివరించారు. శుక్రవారం కనుమ పండుగను ప్రజలు విందు వినోదాలతో సంతోషంగా జరుపుకున్నారు.

**గెలుపొందిన విజేతలకుబహుమతులుప్రధానం:** సంక్రాంతి సందర్భంగా శ్రీ చింతలాముని నల్లారెడ్డి దేవాలయం ప్రాంగణం నందు దేవాలయ కమిటీ అధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీలలో విజేతలకు దేవాలయ అర్చకులు. నిర్వాహకులు బహుమతులును ప్రదానం చేశారు. మొదటి బహుమతిని రేవతి రెండవ బహుమతిని గాయిత్రి సాదించారు. దాదాపు 100మంది మహిళలుపాల్గొన్నారు. పోటీలలో పాల్గొన్న వారి అందరికి ప్రోత్సహక బహుమతులు అందజేశారు.

సూర్య
శనివారం | 17 జనవరి 2026

# ఘనంగా త్రిపురనేని జయంతి


నివాళులు అర్పిస్తున్న పోలీసులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ప్రముఖ తెలుగు సాహిత్యకారుడు, సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు త్రిపురనేని రామస్వామి చౌదరి జయంతిని నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు ఆధ్వర్యంలో త్రిపురనేని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు మాట్లాడుతూ హేతువాదం, మానవావాద భావాలను తెలుగు సాహిత్యంలో ప్రవేశపెట్టిన కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి అని అన్నారు. ఆయన రచనలు సమాజన మార్పుకు దోహదపడ్డాయని తెలిపారు. కార్యక్రమంలో సాయుధ బలగాల డిఎస్పీ శ్రీనివాసులు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

### మంత్రి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

# ముస్లిం మైనార్టీ నాయకులు


మంత్రితో సమస్యలు విన్నవిస్తున్న ముస్లిం మైనార్టీ నాయకులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని స్థానిక మంత్రి కార్యాలయంలో రాష్ట్ర ,న్యాయ,మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను ముస్లిం మైనార్టీ నాయకులు శుక్రవారం మార్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సలీం నగర్ ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలను నాయకులు మంత్రి దృష్టికి తీసువెళ్లారు. సమస్యలను విన్న మంత్రి సానుకూలంగా స్పందించి వాటిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ బేటిలో పలు ముస్లిం మైనార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా వినూత్న పోటీలు


బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**అవుకు, మేజం,న్యూస్ః** సంక్రాంతి పండుగ సందర్భంగా అవుకు పట్టణంలోని కుమ్మరిదిడ్డి యువత ఆధ్వర్యంలో అవుకు అఫిషియల్ ఇంస్టాగ్రామ్ ద్వారా వినూత్నంగా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో అత్యధికంగా లైకులు, కామెంట్లు మరియు షేర్లు సాధించిన వారికి మొదటి, రెండవ మరియు మూడవ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఇందులో మొదటి బహుమతి కూరెళ్ల మాధవి, రెండవ బహుమతి బుగ్గ సుశాంత్, మూడవ బహుమతి గొడుగు సుకన్య గెలుపొందారు. ఈ కార్యక్రమంలో నాగార్జున, హర్ష, వీజయ్, మణిధర్, కిరన్, పునీత్, వినోద్, రవి ప్రకాష్, మురళీ, మద్దిలేటిస్వామి తదితరులు నిర్వహించారు. సంక్రాంతి రోజు ఈ కార్యక్రమం నిర్వహించి కనుమరోజున బహుమతులు ఇవ్వడం జరిగింది.

# వక్ఫ్‌బోర్డు అవినీతిని అరికట్టాలి

**ఆదోని, మేజర్ న్యూస్ :** వక్ఫ్‌బోర్డు అవినీతిని అరికట్టాలని ఇమామ్ ఖాసీం, మహ్మదీయ మజ్జీద్ అధ్యక్షుడు మొహ్మద్ ఇస్మాయిల్, మస్జీద్ కార్యదర్శి అన్వర్ సాబ్‌లు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డులో రిజిష్టర్ ఆన్‌లైన్ పోర్టల్ చేసి నెలలు గడుస్తున్న కలెక్టర్ లాగిన్ ఓపెన్ చేయలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న కలెక్టర్ లాగిన్ ఓపెన్ చేసి విజయవాడ సీఈఓ కార్యాలయానికి పంపించాలని, వక్ఫ్‌బోర్డు నిర్లక్ష్యంవలన ఆస్తులుకబ్జా అవుతున్నాయని, వక్ఫ్‌బోర్డు అవినీతిని అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మస్జీద్ విషయంలో తక్షణమే తుది నిర్ణయం తీసుకొని స్థల పరిశీలన చేసి నివేదికలను పరిశీలించాలన్నారు. వక్ఫ్‌బోర్డ పోర్టల్ విషయంపై పలుమార్లు అధికారులకు అర్జీలు సమర్పించినా ఏటువంటి ఫలితం దక్కలేదన్నారు. కావున జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వక్ఫ్‌బోర్డు అధికారులకు సిఫార్సు చేయాలని వారు కోరారు.

# ఆ రెండు గ్రామాల్లో వింత ఆచారం !


కుందేళ్లను ,పక్షులను ఊరేగిస్తున్న గ్రామస్తులు,


కుందేళ్లను ,పక్షులను కర్రలకు వేలాడదీసిన దృశ్యం

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు ఆ రెండు గ్రామాల్లో వింత ఆచారం మొదలవు తుంది. కర్నూలు జిల్లా. మంత్రాలయం నియోజకవర్గం పరిధిలోని. పెద్దకడబూరు. చిన్న కడబూరు గ్రామాల్లో ఓ వింత ఆచారం కొనసాగుతోంది. వివరాల్లోకి వెళితే సంక్రాంతి పర్వదిన సందర్భంగా పెద్దకడుబూరు. చిన్నకడబూరు గ్రామాలలో ప్రజలు దశాబ్దాలుకాలం నుంచి వింత ఆచారాలు కొనసాగిస్తున్నారు. ప్రతి ఎటా సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు పెద్దకడుబూరు. చిన్న కడబూరు గ్రామాలలో కొంత మంది యువకులు పండుగ రోజున ఉదయం 8 గంటల నుంచి కుక్కలను మారణా యుధాలను వెంట తీసుకుని అడువుల్లోకి బయలుదేరుతారు. అడివిలో వేటాడిన జంతువులైన కుందేళ్ళు. ఉడతలు. ఉడుము. కొంగలు ఎవి దొరికితే వాటిని వాటిని అదేరోజున సాయంత్రం వేట కోడవళ్ళు. కర్రలు. బరిసెలు. గొంద్రగొడ్డళ్ళుకు జంతువు, పక్షులను మారణాయుధాలకు తగిలించుకొని సాయంత్రము 6గంటల ప్రాంతంలో గ్రామాల శివార్లలో సాయంత్రం వాటిని మేళాతాళలతోను డప్పులు. డ్రమ్స్ లుతోను గ్రామంలో పురవీధుల గుండా ఊరేగేంపుగా తీసుకెళ్లి గ్రామచావిడిలేదా రచ్చబండ కట్టవద్ద ఉన్న కూర్చున్న గ్రామ పెద్దలు వద్దకు వెళ్లి అక్కడ జంతువులు పక్షులను వాటిని చూపిస్తారు. అనంతరం ఊరేగేంపుగా తీసుకొచ్చిన జంతువు, పక్షులను ఒక చోట కోసి అక్కడున్న నాలుగైదు కుల మేటీ లకు పంపిణీ చేయడం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. ఈ ఆచారం జిల్లాలో ఎక్కడలేని విధంగా ఈ వింత ఆచారం కేవలం పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్నకడ బూరు. పెద్దకడబూరు గ్రామాలలో మాత్రమే ఈఆచారం కొనసాతుంది.

# యాగంటి ఆలయ అభివృద్ధికి విరాళం


విరాళం అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ః** ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.10వేల రూపాయల విరాళాన్ని కర్నూలు వాస్తవ్యులు టి. క్రిష్ణమోహన్ శర్మ దంప తులు అందజేశారు. ఆలయ అర్చకులు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ.ఒ పాండు రంగారెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో ఆలయాన్ని అన్ని మౌళిక వసతులతో తీర్చిదిద్దుతామని తెలిపారు.

# శత వసంతాల వేడుకలను జయప్రదం చేద్దాం


సీపీఐ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ వందేళ్ల ప్రస్థానం సందర్భంగా ఈనెల 18న ఖమ్మం జిల్లాలో జరిగే సీపీఐ శంత వసంతాల వేడుకలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్, మండల కార్యదర్శి కల్లుబావి రాజులు పేర్కొన్నారు. ఆదివారం నాగనాథనహళ్ళి గ్రామంలో సీపీఐ పార్టీ పతాకాన్ని గ్రామ కార్యదర్శి సిద్దలింగ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతదేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ పాలకులపై అలుపెరుగని పోరాటాలు చేసిన ఘనత సీపీఐ పార్టీకే దక్కిందని కొనియాడారు. గ్రామాల్లో ఇంటి స్థలాలు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని, వృద్ధులకు వికలాంగలకు, వితంతువులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు కేటాయించి మౌళిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్లను ఆవిష్కరించిన మంత్రి ఫరూక్


జమా ఆతే ఉలమాయే హింద్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఫరూక్


వడ్రంగి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జమీ ఆతే ఉలమాయే హింద్ నూతన క్యాలెండర్‌ను మంత్రి ఫరూక్ ఆవిష్కరించారు. అదే విధంగా రాష్ట్ర కార్పెంటర్ (వడ్రంగి) అసోసియేషన్ క్యాలెండర్‌ను మంత్రి ఫరూక్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌లు ఆవిష్కరించారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఆయా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మాలు జరిగాయి. జమీఆతే ఉలమాయే హింద్ నంద్యాల జిల్లా అధ్యక్షులు హాఫీజ్ అంజద్‌బాషా ఆధ్వర్యంలో మంత్రి ఈ ఫరూక్ మాట్లాడుతూ ముస్లింల కోసం ప్రత్యేకంగా జమీఆతే ఉలమాయే హిందూ సభ్యులు క్యాలెండర్‌ను ముద్రించడం ఆనందంగా ఉందన్నారు. క్యాలెండర్‌ను ముస్లింలు నమాజ్ చేసుకునేందుకు వీలుగా ఉందన్నారు. అలాగే కార్పెంటర్లు తమ వృత్తికి సంబంధించిన నూతన క్యాలెండర్‌ను ముద్రించుకోవడం అభినందనీయమన్నారు. ఐక్యమత్యంతో ఉంటూ వృత్తిపరమైన అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు హజరత్ మౌలానా సయ్యద్ హర్షద్ మదాని సాహెబ్, హజరత్ మౌలానా ముఫ్తి గయాజుద్దీన్‌సాహెబ్, కాసీమ్ జుబేర్ సావాబ్, హఫిజ్ అబ్దుల్ సలాం, మౌలానా అబ్దుల్ సలాం, హఫిజ్ మహమ్మద్ ఖాజా, హఫిజ్ అబ్దుల్ రహిమాన్, మౌలానా అబ్దుల్ కలాం, మౌలానా జుదీఫ్, అసోసియేషన్ ప్రతినిధులు లక్ష్మీనారాయణ, రామకృష్ణుడు, జాకీర్, ఖలీల్, రాజేశ్వరీ ఆచారి, దస్తగిరి, షేక్ బాష, జైనుల్లా ఉద్దీన్, అక్బర్ ఆలీ ఖాన్, ఖాదర్ బాష, ఖలీల పాల్గొన్నారు.

# సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఏపీ ఎన్జీఓ సంఘం



ఏపీ ఎన్జీఓ నాయకులు సమావేశమైన దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు రూ.1100 కోట్లు విడుదల చేసి ఒకరోజు ముందుగానే సంక్రాంతి సంబరాలను ఉద్యోగులకు అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఏపీ ఎన్జిఓ అధ్యక్షులు హుశేన్‌రెడ్డి, నరసారెడ్డిలు తెలిపారు. గత ప్రభుత్వం నుంచి బకాయి ఉన్న 25వేల కోట్లకు పైబడిన పెండింగ్‌లో ఉన్న బకాయిలను ఇప్పటికే 12వేల కోట్లు విడుదల చేసి, ఇప్పుడు 2018-2019 నుంచి పెండింగ్‌లో ఉన్న డిఎ అరియర్స్‌ను 11వందల కోట్లను విడుదల చేశారన్నారు. రెండో విడత సరెండర్ లీవ్‌కు గాను రూ.110కోట్లు మంజూరు చేసి ఉద్యోగుల కళ్ళల్లో ఒకరోజు ముందుగానే సంక్రాంతి వెలుగులను నింపడంలో రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డివి రమణ, రాష్ట్ర సహ అధ్యక్షులు దస్తగిరిరెడ్డిలు కృషి చేశారన్నారు.

# డీఎస్పీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలు తొలగింపు



ఫ్లెక్సీలను తొలగిస్తున్న డిఎస్పీ, ఎస్.ఐలు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ ఫ్లెక్సీలు పర్యావరణానికి హానీ కలిగించడమే కాకుండా ప్రమాదాలకు కారణమవుతాయని ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి పేర్కొన్నారు. శుక్రవారం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి సర్కిల్లో ట్రాఫీక్ ఇబ్బందిగా ఉన్న ప్లాస్టిక్ బ్యానర్లను సిఐ రామానుజులు, ఎస్.ఐ మల్లికార్జునలు కలిసి డిఎస్పీ తొలగించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ, రహదారి ప్రక్కన నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ట్రాఫీక్‌కు అంతరాయం కలుగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.

# మద్దత్తు ధరపై కందుల కొనుగోలు

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన వెల్దుర్తిలో యన్.సి.సి. యఫ్ మరియు మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో కనీస మద్దతు ధర రూ, 8,000 రూపాయల పై కందుల కొనుగోలు చేయడం జరుగుతుందని కొనుగోలు చేయడం జరుగుతుందని డీసీఎంఎస్ బ్రాంచ్ మేనేజర్ షేక్షావలి తెలిపారు.వెల్దుర్తి మండలంలోని రైతు సోదరులందరూ గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించి కందులు మద్దతు ధరపై అమ్ముటకు నమోదు చేసుకోగలరు.ఎకరానికి 5.45 క్వింటాల చొప్పున మద్దతు ధరపై కొనుగోలు చేయుటకు అవకాశం.ఖరీఫ్ 2025లో కంది పంట సాగు చేసి పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు.తేమ శాతం 12% లోపు ఉండేలా చూసుకొని బాగా ఆరిన కందులను రైతులు తీసుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. సందేహాలకు మరియు మరిన్ని వివరాలకు వెల్దుర్తి ఫోన్ నెంబర్: 9381004545 మండల వ్యవసాయ అధికారి వెల్దుర్తి వారిని సంప్రదించాలన్నారు.

# 18న భారీ రక్తదాన శిబిరం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయనకు నివాళిగా ఈ నెల 18 ఆదివారం నంద్యాల టీడీపీ కార్యాలయంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ లెజెండరీ బ్లడ్ డ్రైవ్ ద్వారా సేకరించిన రక్తం ఎంతో మంది ప్రాణాలు కాపాడుతుందని అన్నారు. సామాజిక ధృక్పదంతో నిర్వహిస్తున్న ఈ రక్తదాన శిబిరంను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, యువత స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో బ్లడ్ సద్దాం, మాజీ కౌన్సిలర్ రవికుమార్, ఎన్ఎండి షాఖీర్, భాస్కర్, బాబుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో ఘనంగా పార్వేట ఉత్సవాలు



తాండవ మల్లేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కొత్తపల్లిలో తాండవ మల్లేశ్వర స్వామి ఆలయంలో మూడవ రోజు పార్వేట ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి బిందె సేవ, రుద్రాభిషేకాలు నిర్వహించారు. అనంతరం సాయంకాలం స్వామి వారి పార్వేట ఉత్సవంను నిర్వహించారు. సాయంకాలం స్వామి, అమ్మవార్లను ఉత్సవ విగ్రహాలను పల్లకిలో పార్వేట ఉత్సవాల్లో భాగంగా ఊరేగించారు. పార్వేట గొర్రెను గ్రామానికి చెందిన సుధీర్ అనే యువకుడు పట్టుకుని విజేతగా నిలిచాడు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

**పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**

తాండవ మల్లేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయంలో ఉన్న తాండవ మల్లేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

అనంతరం వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లింగస్వామి గౌడు, సొసైటి చైర్మెన్ నాగేశ్వర్ యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ నారపు రెడ్డి, కోక్లస్టర్ అమర్నాధ్ యాదవ్, పలుచాని మహేశ్వర్ రెడ్డి, ఆలయ చైర్మెన్, కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


# క్రికెట్ టోర్నమెంట్ విజేత అశోక్ జట్టు



విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న దృశ్యం

**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో గత వారం రోజుల నుండి జరుగుతున్న బిఎస్ఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా వెల్దుర్తికి చెందిన అశోక్ జట్టు విన్నర్ గా నిలిచింది. వీరికి మండల టిడిపి కన్వీనర్ టీ. బలరాం గౌడ్, రామళ్లకోట రామకృష్ణ ఆచారి, గుంటుపల్లి వెంకటరాముడు, కలుగొట్ల రామకృష్ణ, మంగంపల్లి శీను, టైలర్ గోపాల్ గౌడ్, ఏఎస్ఐ పనిరాజులు విజేతలకు నగదు బహుమతి రూ, 20, 000 వేల రూపాయలతో పాటు ట్రోఫీ నీ అందజేశారు. రన్నర్స్ గా నిలిచిన రైజింగ్ స్టార్ జట్టుకు పదివేల రూపాయల నగదుతో పాటు ట్రోఫీ నీ అందజేశారు. మూడో విజేతగా నిలిచిన ఏబీఎం జట్టుకు రూ,5,000 రూపాయల నగదును ట్రోఫీని అందించారు. అలాగే బెస్ట్ ఆర్గనైజర్ గా రాంబాబును గుర్తించి ఆయనకు ట్రోఫీని అందజేశారు. శుక్రవారం ఉదయం నుండి జరిగిన సెమీఫైనల్ లో ఆరు జట్లు పాల్గొనగా హెూరాహెూరీ నడుమ మూడు జట్లు చివరకు నిలిచాయి. వీటిలో చీటీల ఎంపిక ద్వారా ఒక జట్టును ఫైనల్ కు పంపించారు. అనంతరం జరిగిన మ్యాచ్లో చివరకు ఫైనల్ కు అశోక్, రైజింగ్ స్టార్ జట్లు నిలిచాయి. వీటిలో తొలుత బ్యాటింగ్ ఆరంభించిన అశోక్ జట్టు ఆరు ఓవర్లలో 70 పరుగులు చేసింది. బౌలింగ్ వేస్తున్న జట్టు సభ్యుడికి గాయం కావడంతో వారు ఆడలేమని ప్రకటించారు. దీంతో నిర్వాహకులు విన్నర్స్ గా అశోక్ జట్టును రన్నర్స్ గా రైజింగ్ స్టార్ జట్టును ప్రకటించారు. రన్నర్స్ గా నగదును అందుకున్న రైజింగ్ స్టార్ జట్టు వారికి వచ్చిన పదివేల రూపాయలను వెల్దుర్తిలోని మంగలి సురేష్ కుమార్తె వింత వ్యాధితో బాధపడుతున్న పునర్వికకు విరాళంగా ప్రకటించారు.

# మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి



విజేతలను సన్మానిస్తున్న నిర్వాహకులు

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని సిఐ గంగాధర్, హోమిలియో ఆసుపత్రి సీఈఓ కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముత్తుకూరు గ్రామం లో హోమీలియో హాస్పిటల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల కార్యక్రమానికి సిఐ, ఆసుపత్రి సీఈఓలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలు విద్యతోపాటు రాజకీయంగా ఆర్థికంగా, సామాజికంగా క్రీడారంగాల్లో రాణించినప్పుడే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ముందుంటాయన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందాయని అకాంక్షించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి దివ్యశ్రీకి గ్రైండర్, రెండవ బహుమతి సుష్మితకు ఫ్యాన్, మూడవ బహుమతి శ్రీదేవికి మిక్స్ గెలుపొందిన విజేతలకు వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోయజక్షాప్ప, గ్రామ పెద్ద మల్లికార్జునరెడ్డి, ఆర్ఎంపి డాక్టర్ హనుమంతు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
శనివారం | 17 జనవరి 2026

# రమణీయం.. శ్రీరామలింగేశ్వరస్వామి రథోత్సవం

- జనసాంద్రమైన రాంపురం..- తుంగా తీరాన అధ్యాత్మిక శోభ
- స్వామివారి సన్నిధిలో ప్రముఖులు
- డీఎస్పీ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు



రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** తుంగభద్ర తీరాన ఉన్న రాంపురం గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవం గోవింద నామా శివ నామ స్మరణతో కన్నుల పండువగా సాగింది. రాంపురం రెడ్డి సోదరులు ఆలయ ధర్మకర్తలు,టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, ఎమ్మెల్సి శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సాయిప్రసాద్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, వైఎస్సార్సిపి కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు రుద్రగౌడ్, వైసీపీ నేత ప్రదీప్‌రెడ్డి, ధరణీధర్‌రెడ్డిల నేతృత్వంలో వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా ఉత్సవ మూర్తి శ్రీ రామలింగేశ్వరస్వామికి గ్రామోత్సవం నిర్వహించి ధర్మక ర్తల ఇంటి వరకు ఉత్సవ మూర్తిని ఊరేగించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళహ రతి



వంటి పూజలు చేసి పల్లకీలో ఆల యం వరకు ఊరే గింపు నిర్వహించారు. అనంతరం అర్చకులు మంత్రోశ్చరణలు గావించి మహారథోత్సవంలో అధీష్టించి యాత్రకు అంకురార్పణ పలికారు. శివనామ స్మరణంతో భక్తులు రథోత్సవాన్ని కొనసాగించారు. తుంగాతీరం అధ్యాత్మిక శోభ వెదచల్లింది. ఈ రథోత్సవానికి కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్రాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో రాంపురం క్షేత్రం రద్దీగా మారింది. జాతరలో కళాకారులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. రాంపురం రెడ్డి సోదరులు వారికి పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ రథోత్సవంలో వైఎస్సార్సిపి నాయకులు మనోజ్ రెడ్డి, మండల కన్వీనర్ భీమ్‌రెడ్డి, ఇంచార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, జెడ్పిటీసీలు, ఎంపిటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ రథోత్సవంలో ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పీ భార్గవి, సిఐ రామాంజులు, ఎస్.ఐలు విజయ్ కుమార్, మల్లికార్జున ఆధ్వర్యంలో 70మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

# ఇదేనా సేవకు లభించిన ప్రతిఫలం..?

ః- నాడు సమాచార వారధి..నేడు చెత్తకుప్ప పాలైన పోస్ట్ డబ్బా
ః- తోకలేని పిట్టకు తప్పని తిప్పలు..
ః- పాదచారులకు, వాహనదారులకు ప్రమాద స్థితిలో పోస్టల్ డబ్బా

**కర్నూలు, మేజర్‌న్యూస్ ః** 'తోకలేని పిట్ట తొంబై ఆమడలు వెళ్తుంది' అన్న సామెతను నిజం చేస్తూ దశాబ్దాల కాలం పాటు సామాన్యుడి సందేశాలను, ఆత్మీయ అనురాగాలను, భావోద్వేగాలను తన గర్భంలో దాచుకుని గమ్యస్థానాలకు చేరవేసిన పోస్ట్ డబ్బా నేడు అధికారుల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. నగరంలో అత్యంత రద్దీగా ఉండే ఎస్‌వి కాంప్లెక్స్ ముందు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారిపైనే ఈ అస్తవ్యస్త దృశ్యం కనిపిస్తోంది. గతంలో ఇక్కడ మోరీ ఉండేదని, అయితే మున్సిపాలిటీకి చెందిన కాంట్రాక్టర్లు అక్కడ సంప్ ఏర్పాటు చేయడం కోసం నిర్మాణం చేపట్టారు. ఈ నిర్మాణ పనుల సమయంలో అక్కడ అడ్డుగా ఉన్న పోస్ట్ డబ్బాను తొలగించి, కనీసం కార్యాలయానికి తరలించాలనే కనీస బాధ్యత లేకుండా




ఫుట్‌పాత్‌పై అస్తవ్యస్తంగా చెత్తలో పడివున్న పోస్టల్ డబ్బా

పక్కనే ఉన్న చెత్త కుప్పలో పడేశారు. ఇన్ని రోజులు ప్రజలకు నిరంతరం సేవ చేసినందుకు నాకు ఇచ్చే గౌరవం ఇదేనా అన్నచందంగా ఆ పోస్ట్ డబ్బా తన ఆవేదనను వ్యక్త పరుస్తోంది. అటు పోస్టల్ శాఖ అధికారులు కానీ, ఇటు మున్సిపల్ అధికారులు కానీ ఈ విషయాన్ని పట్టించుకోకపోవడం గమనార్హం. సాంకేతికత పెరగడంతో నీటి ప్రాధాన్యత తగ్గిన మాట వాస్తవమే అయినా ప్రభుత్వ ఆస్తులను ఇంతలా వ్యర్థ పరుస్తుంటే ఇది అధికారుల బాధ్యతారాహిత్యాన్ని స్పష్టంగా చూపెడుతుంది. ప్రస్తుతం ఈ డబ్బా రోడ్డుపై పడి ఉండడంతో అటు పాదచారులకు, ఇటు వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. రాత్రి సమయాల్లో వెలుతురు సరిగ్గా లేని చోట ప్రయాణించే వారు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపు స్వచ్ఛ భారత్, నగరం సుందరీకరణ అంటూ నినాదాలు చేస్తున్న అధికారులు, కళ్లముందే ప్రభుత్వ ఆస్తి ఇలా ధ్వంసమై వ్యర్థాల మధ్య పడి ఉన్నా స్పందించకపోవడం విచారకరం. నగరంలో ఇంకా ఇలాంటివి ఎన్ని నిరుపయోగంగా ఉన్నాయో సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి వాటిని మరమత్తులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావడమో లేక కార్యాలయాలకు తరలించి భద్రపరచడమో చేస్తే బాగుంటుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే ఆ పోస్ట్ డబ్బాను అక్కడి నుండి తొలగించి మార్గాన్ని సుగమం చేయాలని, విలువైన ప్రభుత్వ ఆస్తులు ఇలా వీధుల పాలై ధ్వంసం కాకుండా చూడాలని నగరవాసులు కోరుతున్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారువేట ఉత్సవాలు ప్రారంభం

-హాజరైన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శుక్రవారం పారువేట ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీ జ్వాల నరసింహ స్వామి సంక్రాంతి పర్వదినాన గురువారం ఎగువ అహోబిలం నుండి దిగువ ఆహోబిలానికి చేరుకున్నారు. శుక్రవారం అహోబిల మఠం చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి ఎల్ ఎం రామానుజన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాలాచార్యులు, అర్చక బృందం శ్రీ జ్వాల నరసింహ స్వామి శ్రీ ప్రహ్లాద వరద స్వాములకు ప్రత్యేకంగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం మండపంలో ఆసీనులను చేసి పారువేట ఉత్సవమూర్తుల ఎదుట కుంభహారతి నిర్వహించారు. స్వామివారి ఎదుట చెంచులు చేసిన నృత్యం చూపరులను ఆకట్టుకుంది. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అహోబిలం చేరుకుని పారువేట ఉత్సవ పల్లకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు ఆమెను వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆమె వెంట కౌన్సిలర్ హుస్సేన్ భాష, అహోబిలం గ్రామ నాయకులు గూడూరు సంజీవరాయుడు, గంగాధర్ తదితరులు ఉన్నారు. వేలాది మంది భక్తులు తిలకిస్తుండగా శ్రీ జ్వాల నరసింహస్వామి శ్రీ ప్రహ్లాద వరద స్వాముల పారువేట ఉత్సవ పల్లకి ఆలయం వెలుపలకు చేరుకుంది. పారువేట కార్యక్రమాన్ని తిలకించేందుకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ నేతృత్వంలో రూరల్ సిఐ బీవీ రమణ ఆధ్వర్యంలో పారువేట ఉత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రాత్రి భక్తులందరూ చూస్తుండగా పారువేట ఉత్సవ పల్లకి బాచే పల్లె వైపు తరలి వెళ్ళింది.




స్వామి వారి పారువేట నిర్వహిస్తున్న దృశ్యం

# ఘనంగా ముగిసిన సంక్రాంతి వేడుకలు

– వైభవంగా ముగిసిన ఉమామహేశ్వరుల పారువేట ఉత్సవం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బనగానపల్లె మండల పరిధిలోని ఎర్రమల్ల కొండల్లో వెలిసిన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ప్రత్యేక పూజలను అందుకున్నారు. ఆది దంపతులకు మకర సంక్రాంతి రోజున ఉత్సవ విగ్రహాలు కొండదిగి వచ్చాయి. ఆ ఉమామహేశ్వరున్ని నిత్యం ఆరాధించే భక్తులు పాతపాడు,



పూజలందుకుంటున్న ఉమామహేశ్వరులు

మీరాపురం, యాగంటిపల్లె, సాధుకొట్టం, మాదాసుపల్లె ప్రజలు ఉమామహేశ్వరుల విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించి పల్లకిలో కొండదిగి తీసుకురావడం సాంప్రదాయబద్ధం స్వామి వారి వివాహ వేడుకకు ఆహ్వానిస్తూ పారువేట ఉత్సవం నిర్వహిస్తారు. మొదట యాగంటి నుంచి ఉమామహేశ్వరుల ఉత్సవాల పల్లకిని పాతపాడు గ్రామం తీసుకొచ్చి అక్కడి నుండి మీరాపురం, యాగంటిపల్లె, సాధుకొట్టం, మాదాసుపల్లె, పాతపాడు గ్రామాలలో పారువేట నిర్వహించిన అనంతరం స్వామి వారు యాగంటి క్షేత్రానికి చేరుకుంటారు. ఆయా గ్రామాలలో మంగళ వాయిద్యాలతో డప్పులతో నందికోళ సేవతో ప్రజలు ఉమామహేశ్వరున్ని భక్తిశ్రద్ధలతో సేవిస్తారు. ఈ కార్యక్రమంలో యాగంటి ఛైర్మెన్ బండి మౌళీశ్వర రెడ్డి, ఆలయ ఈ.ఒ పాండురంగారెడ్డి, పాతపాడు సర్పంచ్ మహేశ్వర రెడ్డి, ఆయా గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల పేరుతో సైబర్ నేరగాళ్ల మోసాలు

ః- డిఐజి, ఇంఛార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్




డిఐజి, ఇంచార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** ప్రభుత్వ పథకాల పేరుతో సైబర్ నేరగాళ్ల మోసాలు చేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఐజి, జిల్లా ఇంచార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పథకాల పేరుతో వచ్చే తెలియని ఫేక్ లింకులను క్లిక్ చేయొద్దన్నారు. ప్రభుత్వ పథకాలైన పిఎం కిసాన్, ముద్ర లోన్స్, సూర్య ఘర్ వంటి పథకాల పేరుతో సోషల్ మీడియాలో ఫేక్ లింకులను పంపి మోసం చేస్తున్నారన్నారు. ఆయా పథకాల పేరుతో మొబైల్‌కు వచ్చే తెలియని, ఫేక్ లింకులను క్లిక్ చేయవద్దన్నారు. ఓటిపిలు చెబితే మోసపోయే అవకాశం ఉందని హెచ్చరించారు.

# అప్పుల బాధ తాళలేక కౌలు రైతు ఆత్మహత్య



కౌలురైతు జైనుద్దీన్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన గోనెగండ్లలోని అచ్చుకట్ల వీదిలో గురువారం అప్పుల బాధ తాళలేక ముల్లా జైనుద్దీన్(51) అనే కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, మృతుని బంధ లవులు అందించిన సమాచారం మేరకు వివరాలు గోనెగండ్లలోని అచ్చుకట్ల వీదికి చెందిన ముల్లా జైనుద్దీన్ కు భార్య, నాలుగురు కుతురుళ్లు ఉన్నారు. చివరి కూతురు మానసిక వికలాంగురాలు, తనకు 1.25 ఎకరాలు భూమి ఉంది. అందులో వ్యవసాయ చేస్తు, మిగిలి సమయంలో భార్య, భర్త ఇద్దరు కూలీ పని చేస్తు జీవనం సాగించేవారు. వ్యవసాయ ఏరోజు ఆయనకు అచ్చి రాలేదు. పెట్టుబడులు ఇతర ఖర్చులకు గాను రూ.7.50 లక్షలు అప్పు చేశాడు. అయితే ముగ్గురు కుతురుళ్లు పెళ్లి వయసుకు రావడంతో తనకు ఉన్న 1.25 ఎకరాల భూమిని అమ్మి ముగ్గరి కూతుళ్లకు పెళ్లిళ్లు చేశాడు. కుటుంబపోషణకు, చేసిన అప్పులు తీర్చేందుకు గాను 2 ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయ చేశాడు. అందులో కూడ కలిసి రాలేదు. గత ఏడాది మినులు వంట చేసి చేతులు కాల్చుకున్నాడు. అలాగే ఈ ఏడాది మొక్కజొన్న సాగు చేశాడు. పంట చేతికి రావాల్సి ఉంది. కాగా అప్పుమాత్రం వడ్డీలు పెరిగిపోతున్నాయి. అప్పు ఇచ్చిన వడ్డీ వ్యాపారులు అప్పులు కట్టాలని తీవ్రంగా వత్తిడి చేశారు. దీంతో గత కొద్ది రోజులుగా మానసిక వ్యధకు గురయ్యేవాడు. ఇంట్లో మానసి వికలాంగురాలు కుతురు, మరోవైపు పంటలు పండక పోవడం అప్పులు ఇచ్చిన వడ్డీ వ్యాపారులు తీసుకున్న అప్పు వడ్బీ కట్టాలని ఒత్తిడి చేయడంతో జీవితం పై విరక్తి చెందాడు. గురువారం ఉదయం బార్య నూరాన్బీ కూలీ పనులకు వెళ్లింది. దీంతో ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో తన గుడిసే బొంగుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీన్ని గుర్తి 0చిన ఇరుగు పొరుగు వారు కేకలు వేయడంతో జనం గుమికూడి జైనుద్దీన్ చికిత్సకు తీసుకువెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే ఆయన అప్పటికే మృతి చెందాడు. మృతుని బార్య నూరాన్ని ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దరావు చేసున్నట్టు పోలీసులు తెలిపారు.

# ఘనంగా విహెచ్‌పి, సామాజిక సమరసత దివస్

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ ః**

విశ్వ హిందూ పరిషత్, మాతృశక్తి విభాగ్ ఆద్వర్యంలో శుక్రవారం హరిశ్చంద్ర శరీన్‌లోని శ్రీ సద్గురు త్యాగరాజ సీతారామాలయంలో విజ్ఞాన వికాస్ బాల సంస్కార కేంద్రం పిల్లలకు సామాజిక సమరసత అవసరం, సామాజిక సమరసతను పాటించిన శ్రీరాముడు, శ్రీకృష్ణుడి గురించి వివరించడం జరిగిందని మాళిగి పావని తెలిపారు. అనంతరం పీడ నివారణ కోసం ఐదేళ్లలోపు పిల్లలకు దేవుడికి వేసిన రేగుపండ్లు, చెరుకు ముక్కలు అభిషేకించారు. అలాగే నువ్వులు, బెల్లం, పప్పులు, బుడ్డలు, కొబ్బరి కలిపిన ప్రసాదం ఇవ్వబడింది. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న చిన్నారులకు హరిక, ప్రభ, మేఘనలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మాళిగి అనంత అభిరామ్, చిట్టర్స్ అథర్వ, ఈశ్వర్, మహాలక్ష్మి తదితరులున్నారు.